జమీన్‌రైతు

18—7—1952 :: శుక్రవారము
శ్రీ నందన, ఆషాఢ బహుళ ద్వాదశి

## దీనికి అంతంలేదా?

దేనికైనా ఒక మొదలు తుది వుంటుందేమో గాని, ఆంధ్రరాష్ట్రసమస్యకుమాత్రం అంతం వున్నట్టులేదు.

సీతారామశాస్త్రిగారి సత్యాగ్రహం [illegible] నికే పరిమితమైయున్నా, ఆయన [illegible] సమస్యమాత్రం దేశంలో ప్రధాన చర్చనీయాంశమైంది.

ఇటు పార్లమెంటు, స్టేట్ కౌన్సిల్లో, ఇటు మద్రాసు శాసనసభలలోకూడా ఈ సమస్యపై తీవ్రచర్చలు జరిగాయి.

దేశాన్ని భాషాప్రయుక్తంగా విభజించాలని పార్లమెంటులో ఒక కమ్యూనిస్టుసభ్యుడు ప్రతిపాదించిన తీర్మానం సందర్భంలో ప్రధాని నెహ్రూ గావించిన ప్రకటన అంత సమంజసంగా కనబడదు. భాషాప్రాతిపదికగా రాష్ట్రాలను పునర్నిర్మించడం దేశ ఐక్యతకు ప్రతిబంధకం అనడంతో పెద్దచిక్కు వుంది ఏకీభవించ లేం. కేంద్రప్రభుత్వంతో సంబంధంలేకుండా రాష్ట్రం కావాలనికోరితే ప్రధాని ఆ విమర్శ చేయవచ్చు. కాని అన్ని వ్యవహారాలు, ప్రజలందరికి తెలిసిన భాషలో జరుగుటకు, భాష, సంస్కృతి, సభ్యతలను కాపాడుకొనుటకు వ్యక్తీకరింపబడ్డ భాషారాష్ట్రాలు దేశ ఐక్యతకు ఎట్లా ప్రతిబంధకమౌతాయో మా కర్థం కావడంలేదు. ఈ సమస్యనుగూర్చి ఈ విధంగా గాకుండా, కొన్ని రాష్ట్రాల నిర్మాణంలో చిక్కులున్నాయని చెప్తే బాగుండేది!

ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయంలో నెహ్రూకి ఎప్పుడు ఆక్షేపణవుండడంలేదు. భాషారాష్ట్ర సిద్ధాంతాన్ని ఒప్పుకుంటే చిక్కుల సమస్య క్లిష్టం కాగలదనే వుద్దేశ్యంతో ఆయన దాన్ని ప్రతిఘటిస్తున్నారు. అంతవరకు ఆయన చర్యను ఎవ్వరూ ఆక్షేపించలేరు. అందువల్ల పార్లమెంటులో తీర్మానం వీగిపోయిందన్నా ఎవ్వరూ చింతించడంలేదు.

స్టేట్ కౌన్సిల్లో పైడా వెంకటనారాయణగారు ఒక్క ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరుగుచున్నది. వివాదగ్రస్తంగాని జిల్లాలతో వెంటనే రాష్ట్రాన్ని ఏర్పరచమనడమే తీర్మాన వుద్దేశ్యం. అంటే తమ నాయకుడు ప్రకాశంగారి కోర్కె మద్రాసును, వెంకటనారాయణగారు విస్మరించారన్నమాటేనా?

ఆంధ్రరాష్ట్రం తప్పక రావలసిందే. అవసరం లేదనేనాయకులు కొద్దిమందిమాత్రమే వుంటారు. కాని ఇప్పుడు అభిప్రాయాలు భేదించి వుండేదంతా రాష్ట్రం ఈ పరిస్థితుల్లో రావలెనా పనిలేదా ఆ [illegible]! స్టేట్ కౌన్సిల్లో ప్రముఖసభ్యుడు, ఆచార్య రం[illegible] వెంటనే రాష్ట్ర నిర్మాణం అసంభవంగాన రక్షణం పరిపాలనకు సంబంధించినంతవరకుమాత్రం చేయవలెనని సూచించారు. [illegible] మద్రాసునగరాన్ని [illegible] లోను వెలగపూడి రామకృష్ణగారూ, కమ్యూనిస్టు ప్రమాదం [illegible] పరిపాలనను జేసు చేయడమే అభిలషణీయమని అభిప్రాయం [illegible] బడ్డారు.

ఇవన్నీ అటుంచి దక్షిణం కాపవసభ్యులు కొందరు-రాయలసీమ, నెల్లూరుజిల్లాలకుసంబంధించినవారు — అసలు ఆంధ్రరాష్ట్రమే అవసరంలేదని నెహ్రూగారికి తెలిపియున్నారు.

## ఆత్మకూరు, ఉదయగిరితాలూకాలలో గోపాలరెడ్డిగారి పర్యటన

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈనెల 4, 5 తేదులలో ఆత్మకూరు, ఉదయగిరితాలూకాలలో పర్యటించి, ఆయా తాలూకా సంఘాలను పునర్నిర్మించిరి. వీరితోకూడా బొమ్మా శేషురెడ్డి, మన్నేపల్లి హనుమంతరావుగారలుకూడా పర్యటించిరి.

4 తేది వుదయం చిరమన, అనుమసముద్రంపేట గ్రామాలలో జరిగిన బహిరంగసభలలో గోపాలరెడ్డిగారు కాంగ్రెస్‌ప్రభుత్వం గావిస్తున్న ప్రజాసాక్షేమ కార్యక్రమాలను వివరించిరి.

మధ్యాహ్నం ఆత్మకూరులోజరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెసు పునర్నిర్మాణావశ్యకతనుగూర్చి ముచ్చటించిరి. తరువాత తాలూకాకు కంగవరపు తిరుపతినాయుడుగారు అధ్యక్షులుగా; సిద్ధవరపు చినవెంకట సుబ్బారెడ్డి, ఇటూరు వెంకటయ్యగారలు ప్రధాన కార్యదర్శులుగా; చిన్ని వెంకటసుబ్బయ్య, గార్లపాటి కోదండరామానాయుడుగారు సంయుక్త కార్యదర్శులుగా కమిటీ ఏర్పడింది. కార్యవర్గాన్ని నియమించుటకు వీరికి అధికారమివ్వబడింది.

రాత్రి రాజోలుమీదుగా వింజమూరుచేరిరి. భోజనానంతరం బహిరంగసభ జరిగెను.

### ఉదయగిరితాలూకా

5 తేది ఉదయం సీతారాంపురంచేరిరి. అచ్చట రైతులరాయబారాన్ని [illegible] మధ్యాహ్నం ఉదయగిరిచేరిరి. 2 గంటలకు కాంగ్రెసు సేవకుల సమావేశంజరిగింది. తాలూకా అంతటినుంచి దాదాపు 300 మంది రైతులువచ్చి తాలూకాలోని ఇబ్బందులనుగూర్చి విన్నవించుకొనిరి. [illegible] వగైరా విషయాలనుగూర్చి గోపాలరెడ్డిగారు తాసిల్దారుతో సంప్రదించి, వెంటనే రైతులకు సహాయంచేయుమని కోరిరి.

తర్వాత తాలూకా కాంగ్రెస్ పునర్నిర్మాణం జరిగెను.

అధ్యక్షులు: కల్లకోటి సుబ్బానాయుడు; ఉపాధ్యక్షులు: పులికర్తి పిచ్చయ్యనాయుడు, మహమ్మద్ జాఫర్ సాహెబు, పికుపాటి వెంకటసుబ్బయ్య, పుట్టం రామచంద్రయ్య; ప్రధాన కార్యదర్శి: పల్లికొండ పిచ్చయ్య; సహాయకార్యదర్శులు: దువ్వూరు సుబ్బారామయ్య, మాదాల రామచంద్రయ్య, మాదాల మల్లయ్యగారలు.

ఆ రాత్రి దుత్తలూరు బహిరంగసభలో ప్రసంగించి రాత్రి 12 గంటలకు నెల్లూరుచేరిరి.

—మా. వి.

## శ్రీ వీరారెడ్డిగారి సత్రం

శ్రీ వాకాటి వీరారెడ్డిగారి ధర్మసత్రం భవనం 15 తేది ప్రారంభమైంది. ఇప్పటివరకు విరాళాలమూలంగా రు 1,03,35 రూ, కానుకమూలంగా రు 625 రూ. మొత్తం 1,03,660 రూపాయలు వసూలైంది.



